గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.చంద్రయ్యమరియు
గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎమ్.ఎస్.కె.జైస్వాల్

క్రిమినల్ అప్పీలు నెంబరు. 391/2015

తీర్పు:(గౌరవనీయన్యాయమూర్తి శ్రీ.జి.చంద్రయ్య గారిచే వెలువరించబడినది)

II అదనపు సెషన్స్ జడ్జి,వరంగల్ వారు సెషన్స్ కేసు సంఖ్య.583/2007లో తేది.23-08-2013 నాడు జారీ చేసిన తీర్పుకు వ్యతిరేకముగా, ప్రస్తుత ఫిర్యాది (పి.డబ్ల్యు.1) అనగా,చనిపోయిన మేడి శెట్టి వెంకటేశ్వర్లు తండ్రి ఈ క్రిమినల్ అప్పీలును దాఖలు చేసెను.అట్టి తీర్పులో ఐ.పి.సి.లోని విభాగములు 148, 302 మరియు 149 లోనూ గుర్తించబడిననేరముల నుండి మొదటి ప్రతివాది/ఎ-9 నిర్దోషిగా విడుదల పొందెను.

ఇరువైపుల తరపున హాజరైన న్యాయవాది వాదన వినినాము మరియు రికార్డు లోని విషయాలనుపరిశీలించినాము

ఈ కోర్టు వారు పరిశీలన చేయునపుడు సి.ఆర్.పి.సి.లోని విభాగము 372కు సవరణ జరిగిన దృష్ట్యా ప్రస్తుత ఫిర్యాదిగా ఉన్న అప్పీలుదారుడు, మొదటి ప్రతివాదిని నిర్దోషిగా ప్రకటన చేస్తూ, క్రిమినల్ కోర్టు వారిచ్చిన ఉత్తర్వును వ్యతిరేకిస్తూ, ఈ అప్పీలును నిర్వహించగలడా అను ప్రశ్న జనించును?

ప్రస్తుత కేసులో, సంఘటన తేది.02-02-2006నాడు జరిగినది. విభాగము 372కు సవరణ జరిగి తేది.31-12-2009 నుండి చట్టము 5/2009 ద్వారా నిర్దోషిగా

ప్రకటించడానికి వ్యతిరేకముగా బాధితుడు అప్పీలు చేసే వెసులు బాటు అమలులోనికి వచ్చినది.

> నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ వర్సెస్ స్టేట్ *ఒఫ్ ఢిల్లీ 1 కేసులోని అపెక్స్ కోర్టు వారి తీర్పును అనుసరించుచూ, ఈ కోర్టు యొక్క ద్విసభ్య ధర్మసనము వారు డి.సుధాకర్ వర్సెస్ పనపు శ్రీనువాసులు 2 కేసులో ఈ క్రింది విధముగా తీర్మానించిరి.*
>
> " అపెక్స్ కోర్టువారు నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఢిల్లీ (సూప్రా) కేసులోని సంఘటన సవరణకు ముందు గానే జరిగినచో అటువంటి కేసులకు సవరణలు వర్తించవని మునుపే తీర్మానించిన దృష్ట్యా, ఈ అంశము మమ్ములను ఎక్కువ సేపు ఆపలేదు. కాబట్టి ఈ విషయములో కూడా *అప్పీలుదారుడు విఫలమయ్యెను. ఆ ప్రకారము ఈ అప్పీలు సమర్ధనీయముకానందున* కొట్టివేయబడినది."

ప్రస్తుత కేసులోని సంఘటన తేది.02-02-2006న జరిగినదని చెప్పుట వలన సి.ఆర్.పి.సి.లోని విభాగము సంఖ్య. 372కు జరిగిన సవరణకు అన్వయిస్తూ, ప్రతివాది విడుదల చేయుట గూర్చి వ్యతిరేకముగా అప్పీలును మృతుని యొక్క బాధితుడు దాఖలు చేయుటకు హక్కు లేదు. సవరణ నింధనల ప్రకారము తేది.31-12-2009 తరువాతి కేసులలోనే నేరస్థుని యొక్క విడుదలకు వ్యతిరేకముగా అప్పీలు వేయుటకు బాధితునికి హక్కు ఉండును. అట్టి నిబంధన సవరణ జరగక ముందే సంఘటన జరిగినదని చెప్పబడెను. అందువలన ఎలాంటి అప్పీలును బాధితుడు సమర్ధించలేదు. అందువలన ఈ అప్పీలు ఆ ఒక్క కారణముతోనే కొట్టివేయదగినది.

ఆ ప్రకారము క్రిమినల్ అప్పీలు సమర్ధనీయము కానందున కొట్టి వేయబడెను.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి జి. చంద్రయ్య

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి ఎమ్.ఎస్.కె.జైస్వాల్

29.04.2015

జి.ఎస్.ఎన్

---

[1] 2010 (1) స్కేల్ 17

[2] 2013 (1) ఏ.ఎల్.డి.(సిఆర్ఎల్) 366 (ఎపి)